మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధే ధ్యేయం


లెక్చరర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నరసింహారెడ్డి

హయత్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నానని కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సీఎస్ఆర్ కాలనీలో రూ. 7 లక్షలతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం లెక్చరర్స్ కాలనీలో రూ. 40 లక్షల వ్యయంతో చేపట్టిన మొదటి అంతస్తు భవనాన్ని కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం జలమండలి, ఎండీ, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య నిర్వాహణ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. శివారులో ఉన్న మరికొన్ని కాలనీలకు సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పనులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. త్వరలో అవి కూడా మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సత్తిపండు, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్యయాదవ్, కృష్ణయ్య, రవికుమార్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, యాదయ్య, మోహన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలు తొలగింపు

ఓల్డ్‌మలక్‌పేట డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు శనివారం ట్రాఫిక్ క్లియరెన్స్‌లో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మలక్‌పేట నుంచి ముసారాంబాగ్ చౌరస్తా వరకు ఫుట్‌పాత్‌లపై పెట్టి అమ్ముతున్న సరుకులను వాహనంలో వేసి స్టేషన్‌కు తరలించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్ ముందు ఫుట్‌పాత్‌పై పెట్టి అమ్ముతున్న ఉల్లిగడ్డలు కొబ్బరి బోండాలు ఇతర నిత్యావసర సరుకులు, వస్తువులు తొలగించి ఫుట్‌పాత్‌పై పాదచారులు నడిచేవిధంగా క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మలక్‌పేట ట్రాఫిక్ ఎస్ఐ రమణ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల రోడ్డు పై కొనుగోలుదారులు రోడ్డుపై వాహనాలు నిలుపుతుండడం వల్ల ట్రాఫిక్ జాం అవుతోందని తెలిపారు. తొలగించిన వ్యాపారాలను మళ్లీ కొనసాగిస్తే ట్రాఫిక్ నిబంధన ఉల్లంగణ కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



చించిన ఫ్లెక్సీని పోలీసులకు చూపుతున్న చెకోలేకర్ శ్రీనివాస్

కాంగ్రెస్ ఫ్లెక్సీని చించిన గుర్తు తెలియని వ్యక్తులు

● మలక్‌పేట పీఎస్‌లో నేతల ఫిర్యాదు

చాదర్‌ఘాట్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): సలీంనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ తరపున ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ మలక్‌పేట పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీని చించివేసిన గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


క్రికెట్ ట్రోఫీ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రతినిధులు

యువత క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలి

వనస్థలిపురం, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): యువత క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని వాసవి నిలయం కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీకాంత్ సూచించారు. వనస్థలిపురం డివిజన్ వాసవి శ్రీనిలయంలో శనివారం రాత్రి వాసవి శ్రీనిలయం ప్రీమియమ్ లీగ్ సీజన్-3 క్రికెట్ ట్రోఫిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ డైరెక్టర్స్ ఎం.ఎస్ బాలాజీ, చావ పరమేశ్వరీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నర్సింహ్మ ప్రసాద్, భరత్, ఉమా విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.


శ్యామ్ కురుమను సన్మానిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

మన్సూరాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్ డివిజన్ మధురానగర్‌కాలనీలోని జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ స్వామి నివాసంలో అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. బచ్చు విశ్వనాథ్ గుప్తా, అంబర్‌పేట్ విజయేందర్ గురుస్వాముల వేద మంత్రోచ్ఛరణలు, భజనకీర్తల నడుమ సాగిన ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విచ్చేసి అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కనకాల శ్యామ్ కురుమను శాలువాతో సన్మానించారు. ఈ వేడుకలో గురుస్వాములు సూర్యప్రకాశ్, మల్లేష్, మాలిగ లింగం, హరీష్, రఘుయాదవ్, శశిధర్‌రెడ్డి, నరేష్ ప్రజాపతి, హయత్‌నగర్ శ్రీను, సత్యనారాయణ, దెండే ఆనంద్, జానకిరామ్, బాబు శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

● సాయి ఈశ్వర్ చారికి నివాళి



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోరుతూ ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారికి జాతీయ బీసీ చైతన్య సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కావేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

-సైదాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి)


మహనీయుల విగ్రహాల వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ కొత్తపేట అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్


తుర్కయాంజాల్ సర్కిల్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీజేపీ నాయకుడు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

మన్సూరాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాజ్యాంగం నిర్మాణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కీలకంగా వ్యవహరించారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద శనివారం అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.

● అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద గల ఆయన విగ్రహానికి టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

రంగారెడ్డి జిల్లా కోర్టులు: రంగారెడ్డి జిల్లా కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

మీర్‌పేట్, బడంగ్‌పేట్‌లలో..

సరూర్‌నగర్: అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మీర్‌పేట్, బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పలువురు నేతలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. బాలాపూర్ చౌరస్తా, జిల్లెలగూడ చౌరస్తా, మీర్‌పేట్ చౌరస్తా, గాయత్రీనగర్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి పాల్గొని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బడంగ్‌పేట్‌లో..

కాంగ్రెస్ బడంగ్‌పేట సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

కొత్తపేటలో..

కొత్తపేట: అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం కొత్తపేట ఓల్డ్ విలేజీలో ఆయన విగ్రహానికి బీజేపీ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్, బీఆర్ఎస్ కొత్తపేట అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సైదాబాద్‌లో..

సైదాబాద్: ఐఎస్‌సదన్‌లోని డీఎస్‌నగర్‌లో కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్ రెడ్డి, సైదాబాద్‌లో మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి తదితరులు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సాహెబ్‌నగర్‌లో...

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.


ఎల్బీనగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా


బడంగ్‌పేట్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మేయర్ పారిజాతారెడ్డి


రంగారెడ్డి జిల్లా కోర్టుల బార్‌అసోసియేషన్ హాల్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్‌రెడ్డి, కార్తీక్ ఇతర ప్రతినిధులు


సైదాబాద్‌లో అంబేడ్కర్‌కు నివాళ్లు అర్పిస్తున్న మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి


డీఎస్‌నగర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి తదితరులు


చంపాపేట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి తదితరులు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి, నాయకులు

58 నామినేషన్లు తిరస్కరణ

ఏకగ్రీవం కానున్న 5 వార్డు స్థానాలు



అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని 14 గ్రామ సర్పంచ్, 134 వార్డులకు నామినేషన్ల దరఖాస్తు ప్రక్రియ శుక్రవారం ముగిసిన విషయం తెలిసిందే. మండంలోని 14 గ్రామాల నుంచి సర్పంచ్, వార్డు స్థానాలకు మొత్తం 533 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా, శనివారం ఆయా క్లస్టర్లలో అధికారులు అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన చేపట్టారు. అందులో డబుల్ సెట్‌లతో పాటు వివిధ కారణల మూలంగా 58 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు అధికారులు తెలిపారు. దీంతో నామినేషన్ల సంఖ్య 533 నుంచి 475కు చేరింది. 7వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలకు అవకాశం కల్పించగా.. 8వ తేదీన అభ్యంతరాలను పరిష్కరించనున్నారు.

ఏకగ్రీవం కానున్న ఐదు వార్డులు

మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో పలు వార్డు స్థానాలకు కేవలం ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలయ్యాయి. కవాడిపల్లిలోని 1వ వార్డు, గుంతపల్లిలోని 8వ వార్డు, ఇనాంగూడలోని 6వ వార్డు, లష్కర్‌గూడలోని 7, 8 వార్డులకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలయ్యాయి. పోటీ అభ్యర్థులు లేకపోవడంతో ఆ వార్డులు ఏకగ్రీవం కానున్నాయి.

బడంగ్‌పేట్ జోన్ ఏర్పాటుకు సహకరించండి

● మల్‌రెడ్డికి మాజీ మేయర్ వినతి


ఎమ్మెల్యే రంగారెడ్డిని కలిసిన పారిజాతారెడ్డి తదితరులు

సరూర్‌నగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయడానికి సహకరించాలని బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం ఆమె మల్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. చార్మినార్ జోన్ అయినా, ఎల్‌బీనగర్ జోన్ అయినా ఇక్కడి ప్రజలకు ఇబ్బందులు తప్పవని, అన్ని ప్రాంతాలకు అనువుగా ఉండే బడంగ్‌పేట్‌లోనే జోన్‌గా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ఈ విషయంలో కలిసి ముందుకెళ్దామని, సీఎంతో పాటు జిల్లా మంత్రి తదితరులను కలిసి పరిస్థితిని వివరిద్దామని పారిజాతారెడ్డి పేర్కొనగా.. మల్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ విషయంలో తన వంతు సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దిండు శ్రీనివాస్‌గౌడ్, గిరి ముదిరాజ్ పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌ను ఎందుకు మార్చలేదు

● బీఎస్పీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్

చార్మినార్ జోన్‌లో కలిసిన ఆదిభట్ల, తుర్కయాంజాల్ మునిసిపాలిటీలను 24 గంటలు తిరగక ముందే ఎల్‌బీనగర్ జోన్ జోన్‌లోకి ఎలా మార్చారని బీఎస్పీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ప్రశ్నించారు. 5353 ఉత్తర్వులు కాకుండా ఆ రెండు మునిసిపాలిటీల కోసం మళ్లీ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారా?.. అలా అయితే బడంగ్‌పేట్‌ను ఎందుకు ఎల్‌బీనగర్ జోన్‌లోకి మార్చలేదని ఆయన నిలదీశారు. శనివారం బడంగ్‌పేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇబ్రహీంపట్నంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నందుకే రాజకీయ ఒత్తిడితో ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. మహేశ్వరంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నందున బడంగ్‌పేట్‌ను ఎల్‌బీనగర్ జోన్‌లోకి మార్చలేదని, అధికార పక్షానికో న్యాయం.. ప్రతిపక్షానికో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఆదిభట్ల, తుర్కయాంజాల్ మునిసిపాలిటీలను చార్మినార్ జోన్ నుంచి ఎల్‌బీనగ్ జోన్‌లోకి మార్చిన ప్రభుత్వ ఉత్తర్వులను బహిర్గతం చేయాలని, లేని పక్షంలో బడంగ్‌పేట్‌ను సైతం అదే తరహాలో ఎల్‌బీనగర్ జోన్‌లోకి మార్చాలని శేఖర్ డిమాండ్ చేశారు.

ఎస్సీ మోర్చా గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షుడిగా మహేందర్


మహేందర్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్

దిల్‌సుఖ్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గడ్డిఅన్నారం డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా బొలెపల్లి మహేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దాసరి జయప్రకాష్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి నియామకపత్రాన్ని మహేందర్‌కు అందజేశారు. తనపై నమ్మకంతో ఎస్సీ మోర్చా అధ్యక్షపదవిని అప్పగించిన కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జయప్రకాష్‌లకు మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఫైనాన్సియల్ డాక్టర్లుగా ఎల్ఐసీ ఏజెంట్లు రాణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ

చంపాపేట, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ ఏజెంట్లు ఫైనాన్షియల్ డాక్టర్లుగా రాణించాలని సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ సూచించారు. హస్తినాపురం డివిజన్ సాగర్ రింగ్‌రోడ్‌లోని కేకే గార్డెన్‌లో శనివారం ఎల్ఐసీ హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ 19వ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఎల్ఐసీ డివిజనల్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జేడీ లక్ష్మీనారాయణ, ఎల్ఐసీ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ శ్రీనివాసాచార్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలోని 15లక్షల ఎల్ఐసీ ఏజెంట్లు సేవా భావంతో పని చేస్తే ఫైనాన్షియల్ డాక్టర్లుగా రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ అధ్యక్షుడు సి.వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.సుదర్శనం, కౌన్సిల్ ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, నవ్యశ్రీ, శ్రీవత్సవ, పూరి వెంకటేశం, సింగారపు శ్రీనివాస్, బీఎన్ చారి, బి.శ్రీరాం, ఎస్.మూర్తి, శ్రీనివాసాచారి, జనార్దన్‌గుప్తా, వివిధ జిల్లాల ఎల్ఐసీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.


మహిళా జైలులో తేనె ప్యాకింగ్, యూనిట్ ప్రారంభిస్తున్న డీజీ సౌమ్య మిశ్రా

ఖైదీల ఆరోగ్యపరిరక్షణకు చర్యలు: డీజీ సౌమ్య మిశ్రా

సైదాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జైళ్లలో ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. శనివారం చంచల్‌గూడ మహిళా జైలులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డీజీ ప్రారంభించారు. జీవితంలో అనూహ్యంగా సంభవించే సంఘటనల కారణంగానే క్షణికావేశంతో నేరాలు చేసి ఖైదీలుగా మారిపోతున్నారని, క్రమశిక్షణతో మెలుగుతూ మానసిక పరివర్తనతో ఉన్నత పౌరులుగా ఎదగాలని సూచించారు. చర్లపల్లి, సంగారెడ్డి, ఖమ్మం, వికారాబాద్ జైళ్ల ఆవరణలో తేనెటీగల పెంపకం యూనిట్ల నుంచి సేకరించిన తేనెను మహిళా జైలులో ఏర్పాటు చేసిన ప్యాకింగ్, మార్కెటింగ్ యూనిట్‌ను డీజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డీఐజీ శ్రీనివాస్, సూపరింటెండెంట్ అమరావతి, డిప్యూటీ సూపరింటెండెంట్ దేవ్లా నాయక్, పరిశ్రమల శాఖ ఏడీ ఖాలీద్ అక్తర్ పాల్గొన్నారు.


యజ్ఞమహోత్సవంలో పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతీస్వామి

ఘనంగా జ్ఞాన యజ్ఞ మహోత్సవం ప్రారంభం

మన్సూరాబాద్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ జనప్రియ ఎన్‌క్లేవ్ కాలనీ పార్కులో శనివారం చతుర్వేద హవన సహిత జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ధర్మరక్ష సంస్థ ఆధ్వర్యంలో జనప్రియ ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ సభ్యుల సహకారంతో తొమ్మిదిరోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలు పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతీ స్వామి చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గురు వందనం, గోపూజ, పుణ్యాహవచనము, శాల ప్రవేశము, దీక్షాధారణ, కలశస్థాపన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

వనస్థలిపురం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆలయ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని త్రినేత్ర అంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పెండ్యాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లోని ప్రసిద్ధ త్రినేత్ర అంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1996 నుంచి ఆలయ భూమి సర్వే నం.235లోని 5ఎకరాల 25 గుంటల భూమి వివాదంలో ఉందన్నారు. ఈ భూమి తమదేనని ఆలయ పూజారులు దీన్‌దయాల్ త్రివేది, నందకిషోర్ త్రివేదిలు ఇద్దరు కలిసి తమకు ఓఆర్‌సీలు ఇవ్వాలని సదరు ఆర్డీవోకు అర్జీపెట్టుకున్నారని తెలిపారు. నాటి నుంచి కోర్టుతో పాటు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద ఈ భూమి వివాదంలో ఉందన్నారు. గ్రామ పెద్దల సహకారంతో గత నవంబర్ 29న జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ భూమి ఆలయానికి చెందుతుందని ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. త్వరలోనే కోర్టులో ఉన్న వివాదం పరిష్కారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, కృష్ణ, అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.